జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 4 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 4

## కోయ భాష లిపితో ఆహ్వాన పత్రికలు ముద్రించి గిరిజనులలో స్ఫూర్తినింపడం సంతోషకరం :

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం ,ఆగష్టు 3, ప్రజాజ్యోతి :** ఆదివాసి గిరిజన గ్రామాలలోని మారుమూల ప్రాంత గిరిజన యువతి యువకులు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులు వారి మాతృభాషను పరిరక్షించుకొని ఆచరించడానికి చేస్తున్న ప్రయత్నాలకు నేటితరం గిరిజన యువతి యువకులు ఆచరణలోకి పెట్టడం, శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు కోయ భాష లిపితో

మిగతా 2 లో...






## ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

- ఎక్కడ కూడా అవకతవకలు జరుగకుండా చూసుకోవాలి- ఎమ్మెల్యే కోరం
- పల్లె పల్లెనా ఆడపడుచులు హారతులతో ఎమ్మెల్యే కు స్వాగతం

**టేకులపల్లి, ఆగష్టు03, ప్రజాజ్యోతి:** ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీలు చుక్కల బోడు, కుంటల్ల, మద్రాస్ తండా, బిల్లుడు తండ, చింతలంక, బొమ్మనపల్లి, చంద్రు తండ, శంభునిగూడెం, (జి) కొత్త తండా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య కు పల్లె పల్లెనా ఆడపడుచులు హారతులతో డప్పు చప్పుల్లు, టపాసులు, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం గ్రామస్థులు పలికారు. పేదవాని సొంతింటి కల నేరవేర్చినందుకు కాంగ్రెస్ పార్టీ

మిగతా 2 లో...



2 లో..

## బంజారాల సంస్కృతికి...
# తీజ్ పండుగ ప్రతీక

- తొమ్మిదిరోజులు సాగే సాంప్రదాయ పండుగ
- కఠోర నియమాలతో పూజలు
- పెళ్లికాని యువతులతో మొలకల ఉత్సవం
- తండాలలో కొన సాగుతున్న వేడుకలు

గిరిజన తండాలలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్. కాలం మారుతున్నా లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. తీజ్ పండుగలో ఈ తొమ్మిది రోజుల అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి ఉప్పు, కారం లేని భోజనం తినాలి. అత్యంత పవిత్రంగా ఉండాలి. భక్తితో దేవతలను పూజించాలి. నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకొని నిలబడాల్సిందే. యేటా ఆగస్టు రెండో వారం శ్రావణ మాసంలో తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుతారు. ఇంత గొప్పగా జరుపుకునే సీత్లా భవాని, తీజ్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక పండుగలుగా ప్రకటించాలని లంబాడీలు ఆకాంక్షిస్తున్నారు.

◆ టేకులపల్లి, ప్రజాజ్యోతి



## ఫెర్టిలైజర్ షాపులు సిండికేట్..
# అధిక ధరలకు విక్రయాలు

- రైతులను మోసం చేస్తున్న ఫెర్టిలైజర్ షాపు యజమానులు
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు
- అధిక ధరలకు విక్రయాలు
- నకిలీ విత్తనాల అమ్మకాలలో ముందంజ
- రైతుల దగ్గర అధిక వడ్డీ వసూల్

**పినపాక, ఆగష్టు 03(ప్రజాజ్యోతి ):** కొంతమంది ఎరువుల దుకాణాల యజమానులు, నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. సిండికేట్ గా మారి కొందరు వ్యాపారులు రైతులను ఇబ్బందులు కలిగిస్తున్నారని, అధిక ధరలకు

మిగతా 2 లో...

# గుడుంబా గుప్పు... పల్లెకు ముప్పు

- మండలంలో మూడు పువ్వులు... ఆరు కాయలుగా సారా దందా
- అధికారానికి పరిమితులైన అధికారులు



**అశ్వాపురం, ఆగస్టు 3,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం జగ్గారం గ్రామం లో విచ్చలవిడిగా సారా తయారవుతుందని సమాచారం మళ్లీ సారాయి వైపు పల్లె ప్రజల అడుగు వెళ్తే చాలా నష్టపోయే పరిస్థితి ఉందని వాపోతున్న గ్రామ ప్రజలు గత కొన్నిసంవత్సరాలుగా సారాయి లేకుండా ఉండడంవల్ల చాలా కుటుంబాలు బాగుపడ్డాయి. ఇప్పుడు మళ్లీ ఆ సారాయి మహమ్మారి పల్లెలకు పట్టణాలకు వ్యాపిస్తుంది.. దీనివలన మళ్లీ ఎన్ని కుటుంబాలు నాశనం అవుతాయని కొంతమంది మండల ప్రజలు

మిగతా 2 లో...

## కోయ భాష లిపితో ఆహ్వాన పత్రికలు ముద్రించి గిరిజనులలో స్ఫూర్తినింపడం సంతోషకరం :

(మొదటి పేజీ తరువాయి...)

తెలుగులో ముద్రణ చేసి వారి యొక్క భాష యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని మిగతా గిరిజనులలో స్ఫూర్తినింపడం చాలా సంతోషంగా ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఈనెల 9వ తేదీన ఐటీడీఏ కార్యాలయం ఆవరణలోని గిరిజన భవనంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకల కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు కోయ భాష లిపి తో తెలుగులో ముద్రణ చేసి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు చేత ఆవిష్కరణ చేయించి, తెలంగాణ రాష్ట్రంలోని మంత్రివర్యులకు, శాసన సభ్యులకు, కమిషనర్లకు, స్పెషల్ కార్యదర్శులకు, జిల్లా కలెక్టర్లకు, జిల్లాలోని అధికారులకు పంపిణీ చేయడం జరిగిందని, ఆదివాసి గిరిజనుల గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించి పోకుండా అలాగే భాషా సంస్కృతిని నేటి యువత అవగాహన కల్పించుకునే ఉద్దేశంతో కోయ భాషను ప్రత్యేకంగా గుర్తించడంతో పాటు మరింత దగ్గరగా గిరిజనుల చెంతకు చేరువ చేయడానికి మరియు నేటి తరం గిరిజన యువతి యువకులు అర్థం చేసుకోవడం కోసం కోయ భాషలో ముద్రించడంతో గిరిజనులు వారి భాషను ప్రాచర్యంలోకి తీసుకొని రావడానికి కంకణం కట్టుకొని ఆచరణలో పెడుతున్నారని అన్నారు.

## ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు



(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వానికి కృతజ్ఞతలు ప్రజలుతెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో లబ్దిదారులు, గ్రామస్తులు సన్మానించారు. తమ సొంతింటి కల నెరవేరిందంటూ లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాము.ఎవరూ నిరాశ చెందవద్దు.ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5,00,000 /– రూపాయలను నిరుపేదలకు ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తుంది అన్నారు.వీధి వీధి నడుస్తూ గ్రామాల్లోని సమస్యలను ప్రజలను అడుగి తెలుసుకున్నారు. సంబంధిత అధి కారులకు ఇందిరమ్మ విషయంలో అవకతవగల జరిగితే కఠినమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లీశ్వరి , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, సీఐ బత్తుల సత్య నారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్ ,మార్కెట్ చైర్మన్ రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ , ఎ ఈ గణేష్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్ ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ దళపతి శ్రీనివాస్ ,వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ ,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్,మధురెడ్డి,శివ, భద్రు, మాజీ ఎంపీటీసీ శంకర్, చందర్సింగ్, ఈశ్వర్,వీర భద్రం, నాని,బుర్ర ధర్మయ్య,సంజయ్,జాల మురళీ ,గంగారపు కోటేశ్వరావు, వాసు,పెరుగు వెంకన్న, సత్యనారాయణ, నగేష్, బండ్ల రజినీ–శ్రీనివాస్, బోడ సరిత బొడ్డు అశోక్, నర్సయ్య, భూక్యా సర్దార్, బానోత్ రవి, వినోద్, హనుమంతు, నవీన్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా గుప్పు... పల్లెకు ముప్పు

(మొదటి పేజీ తరువాయి...)

బిక్కుబిక్కుమంటున్నారని సమాచారం. గతంలో రాష్ట్ర ప్రభుత్వం సారాయి లేకుండా జాగ్రత్తలు తీసుకుంది మళ్లీ ఇప్పుడు ఆ సారాయి మళ్లీ వెలుగులోకి వస్తుంది. గతంలో ప్రభుత్వం అక్రమంగా సారాయి తయారు చేస్తే వాళ్ళ పై పిడి యాక్టు కింద కేసులు నమోదు చేయాలని తెలియజేశారు.మళ్ళీ ఇప్పుడు గుడుంబా వెలుగులోకి వస్తుంది. దీనిపై ఇప్పటికైనా అధికారులు స్పందించి సారాయి వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరుకుంటున్న మండల ప్రజలు,

# బంజారాల సంస్కృతికి తీజ్ పండుగ ప్రతీక

**టేకులపల్లి, ఆగస్టు 03, ప్రజాజ్యోతి:** గిరిజన తండాలలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్. కాలం మారుతున్నా లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. తీజ్ పండుగలో ఈ తొమ్మిది రోజుల అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి ఉప్పు, కారం లేని భోజనం తినాలి. అత్యంత పవిత్రంగా ఉండాలి. భక్తితో దేవతలను పూజించాలి. తండా నుంచి బయటకు వెళ్లకూడదు. మాంసం నిషేధం. బావి నుంచి నీటిని తెచ్చే బిందెను నేలపై పెట్టకుండా నేరుగా పందిరిపై నీరు పోయాల్సిందే. నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకొని నిలబడాల్సిందే. యేటా ఆగస్టు రెండో వారం శ్రావణ మాసంలో తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుతారు. ఇంత గొప్పగా జరుపుకునే సీత్లా భవాని, తీజ్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక పండుగలుగా ప్రకటించాలని లంబాడీలు ఆకాంక్షిస్తున్నారు.



గిరిజన తండాలలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్. కాలం మారుతున్నా లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. తీజ్ పండుగలో కఠోర నియమాలు, డప్పుల మోతలు, కేరింతలు, ఆటపాటలు, నృత్యాలు, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధాలు, బావామరదళ్ల అల్లరి చేష్టలు ఉంటాయి. తొమ్మిది రోజుల పాటు వేడుకలు జరుగుతాయి, ఈ పండుగ 'బతుకమ్మ'ను పోలి ఉంటుంది. గోధుమ మొక్కలను ఎనిమిది రోజులపాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ఉత్సవాలను పెళ్లి కాని ఆడపిల్లలే నిర్వహిస్తారు. వీరికి తండా పెద్దలు, సోదరులు సహకరిస్తారు. వర్షాకాలం ర్రని ఆరుద్ర పురుగు వచ్చే సమయానికి పండుగ జరుపుతారు. గోధుమ మొలకలను 'తీజ్' గా పిలుస్తారు. బతుకమ్మను పూలతో అలంకరించినట్లే గోధుమలను నానబెట్టి తీజ్ మొలకలను పూజించడం ఆనవాయితీ.

### తొమ్మిది రోజుల పాటు

వరి నాట్లు వేయడం పూర్తి కాగానే తండా పెద్ద అనుమతి తీసుకొని ఆడపిల్లలు పండుగకు సన్నాహాలు చేసుకుంటారు. ఇంటింటికీ వెళ్లి పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. విరాళాలు సేకరిస్తారు. అంగడికి వెళ్లి గోధుమలు, శనగలు, ఇతర సామగ్రి తెచ్చుకుంటారు. గోధుమలను నానబెట్టడానికి దుస్సేరు తీగలతో బుట్టలను అల్లుతారు. పుట్ట మట్టిని తెచ్చి అందులో మేక ఎరువు కలుపుతారు. మెదట తండా నాయకుడి చేత ఎరువు కలిపి మట్టిని పోయించి గోధుమలను చల్లిస్తారు. తండాలో పాడి పంటలు పచ్చగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, సీత్లా మేరమా మాతతో పాటు, తిరుపతి బాలాజీ, హాథీరాం బాలాజీ, వేములవాడ రాజన్న, తుల్జా భవానీని కొలుస్తారు. తండాలను ఒక్కొక్క దేవత ఒక్కొక్క రకంగా కాపాడుతుందని నమ్ముతారు. తొమ్మిది రోజులు బుట్టలో నీళ్లు పోస్తారు. గోధుమలను నానబెట్టాక రేగు ముళ్లు గుచ్చుతారు. ఈ సమయంలో వరసకు బావ అయ్యేవారు వాటిని కదిలిస్తారు. అయినా ఆడపిల్లలు సహనంతో ఉంటారు. గోధుమలు మంచిగా మొలకెత్తితే పంటలు బాగా పండుతాయని తండా పెద్దలు భావిస్తారు. ఏడో రోజు 'ఢమోళి' జరుపుతారు. చుర్మోను (రొట్టెలను బెల్లంతో కలిపి చేసే ముద్ద) మేరామా భవానికి సమర్పిస్తారు. జంతువులను బలి ఇస్తారు. దీన్నే 'అకాడో' అంటారు. బలి ఇచ్చిన మేక మాంసాన్ని ప్రతి ఇంటికి పంపిస్తారు. తీజ్ వద్ద ఆట పాటలతో ఆనందంగా గడుపుతారు.

### కఠిన నియమాలు

ఎనిమిదో రోజున మట్టితో చేసిన ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను పూజించి వాటికి పెళ్లి చేస్తారు. తమను డోక్రీలుగా ఊహించుకొని, పెళ్లి అయితే పుట్టిల్లు వదిలివెళ్లాల్సి వస్తుందని ఏడుస్తారు. సోదరులు ఓదార్చుతారు. తొమ్మిదో రోజున తీజ్ నిమర్జనానికి బంధుమిత్రులను ఆహ్వానించి వేడుకలు జరుపుతారు. తండా నాయక్ బుట్టలను ఆడపిల్లలకు అందిస్తారు. అన్నదమ్ములు బుట్టనెత్తుకున్న ఆడపిల్లల ఆశీర్వాదం తీసుకుంటారు. (ఇది రాఖీ పండుగను పోలి ఉంటుంది). తరువాత నిమజ్జనానికి బయలుదేరుతారు. ఇది అద్భుత సన్నివేశం.

పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో తండాలు ఆనందమయం

**ఖోదా ఖోదారే సేవాభాయ కువలో ఖోదా..**
**కువలేరో పాణి అకేలా భీ భరే సకేలా భీ భరే.."**
**లాంబి లాంబియే లాంబడి ఎకేరియా.**
**ల్యార లేరియే లాంబడి ఎకేరియా..**
**ధోక ఖారియే లాంబడి ఎకేరియా.**
**లాంబి లాంబియే లాంబడి ఎకేరియా.."**

అంటూ భక్తిగా పాడే బంజారాల జీవనంలో సేవలాల్ మహారాజ్ తెచ్చిన క్రాంతి సాంస్కృతికంగా, ధార్మికంగా వారి జీవితాలను ఏ విధంగా ఉన్నతంగా మలచిందో ఈ పాట తెలియజేస్తుంది. ఈ తొమ్మిది రోజుల అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి ఉప్పు, కారం లేని భోజనం తినాలి. అత్యంత పవిత్రంగా ఉండాలి. భక్తితో దేవతలను పూజించాలి. తండా నుంచి బయటకు వెళ్లకూడదు. మాంసం నిషేధం. బావి నుంచి నీటిని తెచ్చే బిందెను నేలపై పెట్టకుండా నేరుగా పందిరిపై నీరు పోయాల్సిందే. నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకొని నిలబడాల్సిందే. యేటా ఆగస్టు రెండో వారం శ్రావణ మాసంలో తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుతారు. ఇంత గొప్పగా జరుపుకునే సీత్లా భవాని, తీజ్ ను ప్రభుత్వం అధికారిక పండుగలుగా ప్రకటించాలని లంబాడీలు కోరుతున్నారు.

## ఫెర్టిలైజర్ షాపులు సిండికేట్ అధిక ధరలకు విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి...)

ఎరువులను విక్రయిస్తున్నారని సమాచారం. ఎరువుల కొరత, అధిక ధరల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. కొన్నిచోట్ల అధిక ధరలకు విక్రయిస్తున్నారని,మరి కొన్నిచోట్ల లైసెన్స్ లేకుండా నడుపుతున్నారని రైతులుఆరోపిస్తున్నారు.సరైన నిఘా లేకపోవడంతో నకిలీ ఎరువులు,పురుగు మందులు మార్కెట్లోకి వస్తున్నాయని,రైతులు చెప్పుకొస్తున్నారు.లైసెన్స్ లేకుండా,విక్రయిస్తున్న యజమానులపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై ఆరోపణలు వెల్లి వెత్తుతున్నాయి. రైతులు వేడుకుంటూ అమ్మకాలపై లోపాలు ఉన్న ఫెర్టిలైజర్ షాప్ లపై నోటీసులు జారీ చేయాలని అలాంటి మందుల షాపుల ను తక్షణమే నిలిపివేయాలని గడువు తీరిన ఫర్టిలైజర్ షాపులు కూడా అమ్మకాలు విక్రయిస్తున్నారని రైతుల ఆరోపిస్తున్నారు. పినపాక మండల వ్యాప్తంగా సిండికేట్ గా మారి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు, అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించాలని రైతులు వేడుకుంటున్నారు.

## నూతన వైన్స్ లాటరీ పద్ధతిని అడ్డుకుంటాం సేవాలాల్ యువసేన

**పాల్వంచ(రూరల్),ఆగస్టు 03,ప్రజా జ్యోతి:** పాల్వంచ మండలంలోని మద్యం సిండికేట్లు ఏర్పాటు చేసి,పాల్వంచ పరిసర గ్రామాలకు పెద్ద ఎత్తున మద్యం సరఫరా చేస్తున్నారని,బెల్ట్ షాపులు నిర్వీర్యంగా నడుస్తుండటం వల్ల ప్రజల ఆరోగ్యానికి భంగం కలుగుతోందని, కుటుంబాల్లో కలహాలు తలెత్తుతున్నాయని సేవాలాల్ యువసేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంగోత్ సురేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.పాల్వంచ పట్టణంలో ఉన్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని,మద్యం సిండికేట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయ న డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాబోయే మద్యం కొత్త లాటరీ పాలసీకి సేవాలాల్ యువసేన అడ్డుకుంటుందని తీవ్రంగా హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని,బెల్ట్ షాపులకు సంబంధించిన దారుణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షులు జరపల పరమేష్,గుగులోత్ రాకేష్,అరుణ్ పాల్గొన్నారు.



# ఇల్లందులో పర్యటించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్





**ఇల్లందు, ఆగస్ట్ 3, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదావత్ వెంకన్న ఆదివారం ఇల్లందు ఏరియాలో పర్యటించారు. ఏరియా లోని నూతన జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాలను పరిశీలించి, అక్కడ జరుగుతున్న పనులను జియం వీసం. కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరువాత సిహెచ్పిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గు రవాణాకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. బొగ్గు నాణ్యత, సామర్ధ్యం పెంచే బొగ్గు ఉత్పతి ఐయే లాగా చూడాలన్నారు. ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన ఉత్పత్తి, రవాణా చేయాలని తెలిపారు. నూతన జెకె కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలను పరిశీలించి రివ్యూ చేశారు. నూతన ఓసికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేసి బొగ్గు రవాణా జరిగేలా కోరారు. అనంతరం జియం కార్యాలయములో బాదావత్ వెంకన్నను జియం, ఇతర అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, ఏజియం (ఐఈడి) గిరిధర్ రావు, ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, డీజియం (పర్సనల్) అజ్మీరా తుకారాం, డీజియం (సివిల్) రవికుమార్, డీజియం (ఫైనాన్స్) మధు బాబు, అధికారులు వి.రామ మూర్తి, యస్. దిలీప్ కుమార్, కె.రామదాస్, ఆర్.సుధాకర్, అంజి రెడ్డి, వీరు నాయక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ 2వ స్టేట్ పోలీస్ డ్యూటీ మేట్ లో ఎస్ఐ గంజి స్వప్న కు 3 మెడల్స్

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడో స్థానం
- అభినందన తెలిపిన అధికారులు





**భద్రాచలం టౌన్,ఆగస్టు 3(ప్రజాజ్యోతి) :** తెలంగాణ 2వ స్టేట్ మీట్ లో 2025 పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడవ స్థానం లభించింది. ఈ పోటీలలో భద్రాచలం ఎస్సై గంజి స్వప్న 3 మెడల్స్ సాధించారు. (2 సిల్వర్ మెడల్స్, 1 బ్రాస్ మోడల్) క్రైమ్ ఇన్వెస్టిగేషన్ & క్రిమినల్ లా (రిటన్ టెస్ట్), ఫోరెన్సిక్ సైన్స్ (రిటన్ టెస్ట్) , సైంటిఫిక్ అండ్ ఇన్వెస్టిగేషన్ (ఐఓ ఫోటోగ్రఫీ) లో పోటీలలో మెడల్స్ సాధించారు. అదేవిధంగా జూలై నెలలో వరంగల్ లో జరిగిన జోనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా అధికారులు పలువురు స్వప్నకు అభినందనలు తెలిపారు. స్టేట్ లెవెల్ లో 3 , జోన్ లెవల్ లో 2 మెడల్స్ సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా త్వరలో జరిగే నేషనల్ స్థాయి 69వ యూపీ నేషనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న పాల్గొననున్నారు.

## 3.130 కేజీ ల ఎండు గంజాయి, ఒక స్కోడా కారు, ఒక హోండా యాక్టివా స్కూటీ పట్టివేత



**భద్రాచలం టౌన్, ఆగష్టు 3(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, కే.తిరుపతి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ. సిహెచ్.శ్రీ హరి రావు,సిబ్బంది కలిసి భద్రాచలం పట్టణం లోని కూనవరం రోడ్డు లో తనిఖీలు నిర్వహిస్తుండగా భద్రాచలం ఇసుక రీచ్ సమీపం లో అనుమానాస్పదంగా కనిపించిన ఒక స్కోడ కారు,హోండా యాక్టీవ్ స్కూటీ లను ఆపి తనిఖీ చేయగా ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ ఔరంగాబాద్ (మహారాష్ట్ర) లకు తరలిరిస్తున సయ్యద్ యూనిస్ మాలిక్ బోధ పవన్ ల వద్ద 13.130 కేజీ ల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని, ముద్దాయిల ను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించారు. తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్,వెంకట్,హరీష్, వీరబాబు , ఉపేందర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం సేల్ పాయింట్ ను ప్రారంభించిన -ఎమ్మెల్యే

**టేకులపల్లి,ఆగష్టు03,ప్రజాజ్యోతి:** మండలం పిఎసిఎస్ బేతంపూడి సంఘ చైర్మన్ లక్కినేని సురేందర్రావు ఆధ్వర్యంలో ఆదివారం బొమ్మనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసి ఎరువుల దుకాణం,ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలను అందించేటువంటి నూతన సేల్ పాయింట్ ను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , ఎంపీడీఓ మల్లీశ్వరి, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, వ్యవసాయ శాఖ అధికారులు డి ఏ ఓ బాబు రావు, ఏ డి ఓ లాల్ చంద్, ఏవో అన్నపూర్ణ, సొసైటి డైరెక్టర్ లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ లోకి ఇరవై కుటుంబాలు చేరిక




**చర్ల , ఆగష్టు 3(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం పెద్ద మిడిసిరిలేరు గ్రామపంచాయతీ లో చర్ల మండల కో ఆప్షన్ నెంబర్ సిపిఐ నాయకులు ఎస్ కే సాదిక్ ఆధ్వర్యంలో సిపిఐ సీనియర్ నాయకులు శ్యామల రామారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ సమక్షంలో 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు .ఈ సందర్భగా వారు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాయని మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. పార్టీలో చేరిన వారిలో కారం కోటేశ్వరరావు, షేక్ వహిద్, బాబ్జి, జీడికుంట్ల బులెబ్బాయ్, వర్ష రాము, షేక్ అమున్, బీరబోయిన కృష్ణవేణి, నిమల్ల రమణమ్మ, బట్ట విరమ్మ, వర్ష మానస, వర్షా లక్ష్మి, సోయం నర్సమ్మ, మఱ్ఱం కుమారి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్. చర్ల మండల సీనియర్ నాయకులు తెల్లం లక్ష్మి నారాయణ. మాజీ సర్పంచ్ నూపా కన్నరవు, మాజీ ఎంపీటీసీ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు .

## విజయ విఘ్నేశ్వరునికి వెండి బహూకరణ





**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 3,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ప్రసిద్ధి క్షేత్రమైన శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఉన్న విజయ విఘ్నేశ్వర స్వామివారికి ఆదివారం ఖమ్మం పట్టణానికి చెందిన భరద్వాజస గోత్ర వాస్తవ్యులు కుమార్ రాజు–కమలాదేవి కుటుంబ సభ్యులు, కొమర్రాజు లక్ష్మీనరసింహ ప్రవీణ్ చైతన్య దంపతులు, సర్వేశ్ కుటుంబ సభ్యులు, కుమార్ రాజు రామచంద్ర, నవీన్, ప్రియాంక, ఈషా, నిఖిల్ కలిసి భక్తి శ్రద్ధలతో వెండి అభరణాలను సమర్పించారు. విజయ విఘ్నేశ్వరునికి 2.306 గ్రాముల వెండితో తయారు చేసిన తొడుగులు, సూర్యకిరీటం, శంఖు–చక్ర హస్తాలు, అభయ హస్తం, లడ్డూ చేయి, తొండం, బొజ్జ, నామాలు, కళ్ల వంటివి ఆలయానికి తీసుకొని వచ్చి సమర్పించారు. అదేకాక, ఆలయంలోని శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు మకరతోరణములు కూడా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, గ్రామ పెద్దలు పర్సా వెంకట్, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు. వెండి బహూకరించినవారిని శాలువాలతో సత్కరించారు. ఆలయ మేనేజర్ పి.వి. రమణ ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదాలు అందజేస్తూ, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుక



**టేకులపల్లి,ఆగష్టు03,ప్రజాజ్యోతి :** టేకులపల్లి, బస్ స్టాండ్ సెంటర్, పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మహిళలు ఆదివారం ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధల తో బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ముందుగా బొడ్రాయి లా వద్దకు వెళ్లి పూజలు చేశారు. డప్పువాయిద్యాలతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. గ్రామాల ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు నైవేద్యాన్ని సమర్పించి ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సున్నం రాజయ్య వర్ధంతి



**చర్ల , ఆగష్టు 3(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో ఆదివారం బిఎస్ రామయ్య భవన్లో భద్రాచలం ఏజెన్సీ ముద్దుబిడ్డ మాజీఎమ్మెల్యే సున్నం రాజయ్య ఐదవ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు పూలమాలు అర్పించి మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ అభివృద్ధి ప్రదాత ప్రజల అందరి మన్ననలు పొందిన వ్యక్తి కామ్రేడ్ సున్నం రాజయ్య అని అన్నారు పోడు భూములకు పట్టాలు హక్కుల కొరకు అండగా నిలిచిన వ్యక్తి పోలవరం ప్రాజెక్టు పోరాటంలో వ్యతిరేకించిన వ్యక్తి అని ఏజెన్సీలో విద్యా వైద్యం ఉపాధి ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందంటే దానికి కారణం సున్నం రాజయ్య అని అన్నారు .ఈ ప్రాంత ప్రజల సమస్యలు పై పోరాటాలు నిర్వహించి పాలక ప్రభుత్వాల నుంచి నిధులు రప్పించి రహదారుల అభివృద్ధికి సహకారం అందించారని అన్నారు .ఆయన ఆశయ సాధన తో ఆయన విప్లవ పందాతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పామర్ బాలాజీ ,దొడ్డె హరి నాగ వర్మ ,బి నవీన్, పొడుపుకంటి సమ్మక్క ,గుడుగుల షారోను తదితరులు పాల్గొన్నారు .

## ఫ్రెండ్షిప్ డే వేడుకలు





**ఇల్లందు, ఆగస్ట్ 3, ప్రజాజ్యోతి :** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇల్లందులోని వ్యాపారవేత్తలందరూ కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ లు మాట్లాడుతూ స్నేహం ఒక విశిష్టమైన బంధమని, దీనికి ధనిక, పేద అనే తేడా ఉండదన్నారు. కుల, మత భేదాలను పట్టించుకోదని, బంధుత్వాన్ని మించినది స్నేహిత బంధం అని పేర్కొన్నారు. అనంతరం ఇల్లందు పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల సురేష్ కుమార్ గౌడ్ను ఆర్యవైశ్య మహాసభ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందజేసి, ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నాగేశ్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, నాయకులు కండె రమేష్, అను, సైఫా రాజశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, యెలుగూరి మధుబాబు, గందె సురేష్, కొప్పురావూరి భాస్కర్ రావు, చందా భద్రం, రాచర్ల వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల రజినీకాంత్, గౌరిశెట్టి నగేష్, ఆకుల సతీష్, ఓరుగంటి పవన్, భోనగిరి రవి కిరణ్, నాగరాజు, యెలుగూరి సతీష్ కుమార్, సైఫా శ్రీనివాస్, తాటిపల్లి లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

**భద్రాచలం, ఆగష్టు 3,ప్రజాజ్యోతి :**భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివా రం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమా వేశ మందిరంలో జరుగుతుందని, అన్ని శాఖల యూనిట్ అధికారులు సకా లంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబం ధించి అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.



# ఐక్యతతో న్యాయం కోరిన' ది గాడ్ తెరిస్సా సభ్యులు

- జాగృతి సభ్యుల కుట్రలతో బాధ పడుతున్న 70 మంది మహిళా ఉద్యోగుల తరపున మండలి సంఘీభావం



**కొత్తగూడెం, ఆగస్ట్ 03, ప్రజాజ్యోతి :** 'ది గాడ్ తెరిసా మహిళా మండలి' సర్వసభ్యుల సమావేశం కొత్తగూడెం పట్టణంలోని ధారా ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి మండలి అధ్యక్షురాలు షేక్ కతీజా బేగం అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షురాలు నాస బోయిన యశోద, సెక్రటరీ పెరుమళ్ళపల్లి రాణి, జాయింట్ సెక్రటరీ సాగబోయిన నర్సమ్మ, ట్రెజరర్ కర్రీ ఫణిశ్రీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పల్లె మారతమ్మ, వి పద్మ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మండలి సభ్యులు మీడియాతో మాట్లాడుతూ – జాగృతి సంస్థకు చెందిన ఉమా, నాగరాణి, పద్మ అనే మహిళలు లేనిపోని అపోహలు సృష్టించి, పత్రికలకు తప్పుడు సమాచారం అందించడం వల్ల ఈ మండలిలో పనిచేస్తున్న 70 మంది మహిళా ఉద్యోగులు గత నాలుగు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ చర్యల వల్ల ఉద్యోగుల కుటుంబ పోషణ కష్టమై మానసికంగా కృంగిపోయే స్థితికి చేరుకున్నారని తెలిపారు. ఈ ఘటనలన్నీ ఉద్దేశపూర్వక కుట్రల్లో భాగంగా జరుగుతున్నాయని మండలి సభ్యులంతా అభిప్రాయపడ్డారు. తాము చేయని తప్పులకు తాము బలయ్యారన్న భావనతో, ఐక్యతతో సమావేశమై, ఉద్యోగుల పక్షాన అధికారులను ఆశ్రయించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. అందులో భాగంగా మండలి సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, జిల్లా కలెక్టర్, డిహెచ్ఎంఓ, టీజీ సాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ లను కలిసి నిధుల విడుదలకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్టుల కొనసాగింపు కోసం కాంట్రాక్ట్ ఎక్స్టెన్షన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాజెక్టు మేనేజర్ వట్టి సాగర్ రెడ్డి, ఇల్లందు ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వర్లు కూడా హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దు

- ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు



**పినపాక,ఆగష్టు 03(ప్రజాజ్యోతి ) :** మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా ఆదివారం వాహనాల తనిఖీలను ఈ.బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్ ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి మండలంలోకి వచ్చే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు.ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా సరిహద్దుల్లోని పోలీస్స్టేషన్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ.బయ్యారం పోలీస్ స్టేషన్ సిబ్బంది, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్య ఉపాధ్యాయులుల సమావేశం




**పాల్వంచ (రూరల్ ), ఆగష్టు 03, ప్రజా జ్యోతి :** పాల్వంచలో భద్రాద్రి జిల్లా లో పని చేస్తున్న ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు సమావేశం అవ్వడం జరిగింది. ఈ సమా వేశం లో నూతన సంఘం ప్రాసెట్ (ప్రోగ్రెస్సివే రికగనిస్డ్ అసోసియేషన్ ఫర్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ )ను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా నేడు జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులుగా ధరావత్ రంజిత్,జిల్లా ఉపా ధ్యక్షులు గా ప్రణీత్,జిల్లా జనరల్ సెక్రటరి గా కోటా రవి,జిల్లా ట్రీసురేర్గా రంజితజా దేవి,సహాయ కార్యదర్శి గా వీరేష్,మీడియా కో ఆర్డినేటర్ లుగా శోభన్ కుమార్, బాబురావు,మహిళా అధ్యక్షులుగా వరలక్ష్మి,మహిళా కార్యదర్శిగా వెన్నెల ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా లోని ప్రత్యేక విద్య విద్యార్థుల అభ్యున్నతి కై పని చేయాలని భావించనైనది.ఈ కార్యక్రమం లో జిల్లాలోని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ(రూరల్ ),** శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల,ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు.తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు,అన్నప్రాశనలు, వాహనపూజలు,తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం,చీరలు, కనుములు,తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. అదేవిధంగా శివాలయంలో స్వామివారిని దర్శించుకొని, అభిషేకములు,ఇతర పూజలు నిర్వహించారు.భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు,ఉచిత పులిహోర ప్రసాద వితరణ,మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి,పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ధర్మకర్తలు చీకటి కార్తీక్,పెండ్లి రామిరెడ్డి, అడుసుమిల్లి సాయిబాబు,చెవుగాని పాపారావు,ధర్మరాజుల నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాసరావు,చెరుకూరి శేఖరబాబు పర్యవేక్షించినారు.

**పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎన్.ఎల్.సి ఇండియా లిమిటెడ్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్నకుమార్ :** కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి )నకు ఆదివారం ఎన్.ఎల్.సి ఇండియా లిమిటెడర్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ మోటుపల్లి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి పూజల అనంతరం వేద పండితులు,అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు.



**ఆలయంలో టెండర్ బహిరంగ వేలములు ఆహ్వానం:**కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు తేది: 04.08.2025, సోమవారం రోజున ఉదయం 11.00 గం॥ల నుండి దేవ స్థానమునకు చెందిన రెండు ఏసి ఫంక్షన్స్ హాల్స్ లీజుహకుకై ఆన్లైన్లో http://tender.telangana.gov.in వెబ్సైట్ నందు లేదా దేవస్థాన కార్యాలయంలోను లభించును. అదేవిధంగా కొత్త కాంప్లె క్స్లోని షాపులను,పాత కాంప్లెక్స్ లోని షాపు నెం-01, 03, 04, కొబ్బరి చిప్ప లు ప్రోగుచేసుకొను,చీరలు ప్రోగుచేసుకునే లైసెన్సుహక్కు,పూలు,పూలదం డలు అమ్ముకొనుటకు లీజులు మరియు లైసెన్సుహక్కులు పొందుటకు దేవ స్థానం తరపున ప్రోగుచేసిన చీరల అమ్మకము మరియు పాత షాపు నెం-1 లోని బల్లలు,బొమ్మలు,ఇతర వస్తువుల అమ్మకమునకు సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం తేది: 04.08.2025 రోజున మధ్యాహ్నం మధ్యాహ్నం 2.00 గంటలకు నిర్వహించబడును. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు కానీ సంప్రదించగలరు.